హోంగార్డుకు ఆర్థిక సాయం

చిత్తూరు అర్బన్: జిల్లాలోని పలమనేరు హోం గార్డ్స్ యూనిట్ నందు ఆగస్టు 26 వ తేదీన విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా మరణించిన ఏ.రమేష్ బాబు సతీమణి ఎ.అనురాధకు ఎస్.పి. రిశాంత్ రెడ్డి బుధవారం హెూం గార్డ్ వన్ డే శాలరీ కాంట్రిబ్యూషన్ ఫండ్ నుంచి 4 లక్షల రూపాయలు చెక్కును అందించారు. మతుని కుటుంబానికి భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. అడ్మిన్ నీలకంటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

కరెంట్ ఛార్జీల భారం రద్దు చేయకుంటే..

బషీర్‌బాగ్ ఉద్యమ స్ఫూర్తి రగిలిస్తాం
జిల్లావ్యాప్తంగా వామపక్షాల నిరసనలు

ప్రభుత్వానికి 'షాక్' తప్పదు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, చిత్తూరు అర్బన్, నగరి

పెంచిన కరెంటు చార్జీలు రద్దు చేయాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధానికి నిరసనగా బుధవారం తిరుపతి కలెక్టరేట్ వద్ద వామపక్షాలు ధర్నా నిర్వహించాయి. ప్రజల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి 'షాక్' ఇస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి. మురళి, ఆర్ హరికష్ణ మాట్లాడుతూ బిజెపి షరతులకు తలొగ్గి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తూ ప్రజలపై విద్యుత్తు చార్జీల భారాలను వేయడాన్ని తప్పుపట్టారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కరెంట్ చార్జీలను పెంచితే వామపక్షాలు పెద్ద ఎత్తున మిలటెంట్ ఉద్యమాల చేపట్టి గద్దె దించారని గుర్తు చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల, ఇంటి పన్నుల భారాలు వల్ల, చెత్త పన్ను భారాలు వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా ఉద్యమాలపై తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నారని, రాష్ట్రంలో ప్రజా పరిపాలన లేదని విమర్శించారు. విద్యుత్ చార్జీల భారాలను తగ్గించకపోతే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఇంటికి సాగనంపుతారని అన్నారు. విద్యుత్ చార్జీల భారాలు తగ్గించే వరకు రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాలు ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, నాయకులు టి సుబ్రహ్మణ్యం, జయచంద్ర, సాయి లక్ష్మి, హేమలత, బుజ్జి, జయంతి, రాధా, వేణు, ముని రాజా, చిన్న, మల్లికార్జున రావు, ఎన్ డి శ్రీను, రమేషు, ఓవి రమణ, హరినాథ్, వెంకటేశు, పార్థసారధి, రఘు, శివానందం, సిపిఐ నాయకులు రాధాక్రిష్ణ, ఎండి రవి, శ్రీరాములు, రామకృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమెక్రసీ నాయకులు అంకయ్య, వెంకటరత్నం పాల్గొన్నారు.

గూడూరులో... పెంచిన ట్రూఅప్ ఛార్జీలను తగ్గించాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్, ఎస్.సురేష్, అడపాల ప్రసాద్, పుట్టా శంకరయ్య, ఎంబేటి చంద్రయ్య, ధనమ్మ, యశోదమ్మ పాల్గొన్నారు.

మరమగ్గాలకు 500యూనిట్లు ఉచితంగా ఇవ్వాలి

నగరిలో.. మరమగ్గాలకు 500య ఊనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాయి. సిపిఎం, సిపిఐ కార్యదర్శులు పెరుమాళ్, కోదండయ్య మాట్లాడుతూ ట్రూఅప్, సర్‌ఛార్జీల పేరుతో వినియోగదారులపై భారాలు మోపడం సరికాదన్నారు. తమిళనాడులో వలెనే 500 యూనిట్లు వరకు విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలన్, బాషా, మురళి, జగదీష్, దేశప్ప, వెంకటేష్, రాజేశ్వరి పాల్గొన్నారు.

మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదు

చిత్తూరు అర్బన్ : .రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కి విద్యుత్తు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై పెను భారం మోపడాన్ని నిరసిస్తూ బుధవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు అధ్యక్షతన వహించారు.. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా విద్యుత్ చార్జీలను పెంచబోనని హామీ ఇచ్చి ఇప్పటికి ఐదుసార్లు పెంచారన్నారు. పేదలకు 200యూనిట్లు వరకు ఉచితమని చేసిన ప్రకటన సైతం బూటకమని అన్నారు.. రైతాంగానికి స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం ఆడిట్ పేరున ఉచిత విద్యుత్ కు మంగళం పాడ బోతున్నారని విమర్శించారు. సిపియం జిల్లా కార్యదర్శ వాడ గంగరాజు మాట్లాడుతూ గతంలో విద్యుత్ చార్జీలను పెంచిన చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు ఏ విధంగా కూల్చి వేశారో జగన్ గుర్తుంచు కోవాలని అన్నారు. నాడు బషీర్ బాగ్ అమరుల త్యాగం మరువ లేమని వారి స్ఫూర్తితో విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ నాయకులు మణి, విజయ గౌరి, జయలక్ష్మి, రఘు, జయకుమారి, రమాదేవి, జమిలాబి, కుమారి, కోమల, లత, సిపిఎం నేతలు చైతన్య, ఓబుల్ రాజు, గిరిధర గుప్తా, భువనేశ్వరి, మురళి, జ్యోతి ఈశ్వరయ్య , జయంతి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కలెక్టరేట్ ఎదుట

చిత్తూరు కలెక్టరేట్ ఎదుట

టికెట్ల టెన్షన్

వైసిపి ఎంఎల్‌ఎల్లో ఆందోళన

రిజర్వుడు స్థానాలన్నీ కొత్త వారికేనా ...?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'కొందరికి టికెట్లు రావచ్చు.. మరికొందరికి రాకపోవచ్చు.. రానివారికి ప్రత్యామ్నాయం చూపిస్తాం.. గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలి.. 175కు 175 సీట్లు గెలవడమే టార్గెట్' అని సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. దీంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అధికార పార్టీ ఎంఎల్‌ఎల్లో కలవరం మొదలయ్యింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జరిపిన పర్సనల్ సర్వేలో తమకు ఎన్ని మార్కులొచ్చాయోనన్న టెన్షన్ వారిలో మొదలయ్యింది. ఆ విధంగా చూస్తే తిరుపతి జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో ఏడూ వైసిపి ఎంఎల్‌ఎలే ఉన్నారు. వీటిలో మూడు రిజర్వుడు ఉన్నాయి. మూడు రిజర్వుడులోనూ కొత్తవారికి అవకాశం కల్పించి, పాతవారిని పక్కన పెడతారని సమాచారం. అలాగే చిత్తూరు జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. జగన్ జరిపిన సర్వేలో రెండు రిజర్వు స్థానాల్లో కొత్తవారిని, రెండు జనరల్ స్థానాల్లో గెలుపు గుర్రాలను మార్పు చేయాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కుప్పంలో చంద్రబాబుకు పోటీగా ఎంఎల్‌సి భరత్‌ను ఎప్పటినుంచో బరిలో దింపి ఉంచారు. తిరుపతి ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి తన కుమారునికి ఇవ్వాలని కోరినా, కరుణాకర్‌రెడ్డినే ఈసారి బదిలో దింపనున్నట్లు తెలుస్తోంది. అలాగే టిటిడి ఎంప్లాయిస్ ఓట్లు, తిరుపతి అభివృద్ధి ఓట్లు అన్నీ బదలాయింపు జరగాలంటే ఖచ్చితంగా కరుణాకర్‌రెడ్డి ఉంటేనే మంచిదని భావించినట్లు సమాచారం. చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు మోహిత్‌రెడ్డికి ఇవ్వనున్నారు. జగన్ ఏర్పాటు చేసిన కోర్‌కమిటీలో విజయసాయిరెడ్డి స్థానంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఇప్పటికే నియమించిన విషయం తెలిసిందే. ప్రస్తుత మంత్రికీ సీటు ఇచ్చేది లేదని చెప్పినట్లు సమాచారం. టిడిపి, జనసేన కూటమిని ఎదుర్కోవాలంటే ఆర్థికంగా బలమున్న వ్యక్తులనే బరిలో దింపాలనే యోచనలో జగన్ ఉన్నారని తెలుస్తోంది.

సంస్కరణ ఉద్యమాలతోనే వివక్ష అంతం

ప్రజాశక్తి - నగరి

గుర్రం జాషువా వంటి సంఘ సంస్కర్తల పోరాట ఫలితంగా కులమతాల వివక్షను చాలావరకూ అధిగమించామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ భాస్కర్‌రాజు మాట్లాడుతూ కులమతాలే కాదని, పేద ధనిక, ఆడ మగ వంటి అనేక రకాలుగా వివక్షకు మనిషి లొంగిపోతున్నారన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ సి.చిన్నపాపమ్మ మాట్లాడుతూ జాషువా రచనలను, వారు పొందిన అవార్డులను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ పి.వరలక్ష్మి, డాక్టర్ అరుణకుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చైర్మన్ జన్మదిన వేడుకలు

చిత్తూరు అర్బన్: జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుబాల జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి గ్రంథాలయ పాఠకులకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిప్యూటీలైబ్రరియన్ లలిత, సిబ్బంది పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలు తగ్గించాలి : డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

మాతా శిశు మరణాలు తగ్గించేలా ప్రతి సూపర్‌వైజర్ బాధ్యతగా వ్యవహరించాలని డాక్టర్ ప్రభావతిదేవి అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి ఆధ్వర్యంలో ప్రతినెలా జరిగే పిహెచ్సి సూపర్వైజర్ల సమావేశంలో మాట్లాడుతూ "మాతశిశు మరణాలు నివారణకు" వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి సూపర్వైజర్ బాధ్యతతో హై రిస్క్ గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ కాన్పుకు వారం ముందే ప్రభుత్వాసుపత్రి లో చేర్పించాలని ఆదేశించారు.. రక్తహీనతతో ఉన్న గర్భిణీ స్త్రీలను తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 102 ద్వారా దగ్గరలోని పిఎస్సీలకు తరలించి రక్తమార్పిడి, సుక్రోస్ ఇంజక్షన్లు ఇప్పించాలన్నారు. తద్వారా సాధారణ కాన్పు అవుతుంది. అలాగే పౌష్టికాహారం తీసుకోవడం, పూర్తి ఐరన్ టాబ్లెట్ వాడేటట్లు చూచుట. 4 డాక్టర్ చెకప్ పూర్తి చేయుట, టిపా స్కాన్, సాధారణ స్కాన్ రెండు పూర్తి చేయించడం, ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఉన్నప్పుడు హయ్యర్ హాస్పిటల్ కి రిఫర్ చేయుట. పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఆరు నెలల వరకు ఇచ్చుట, పూర్తివ్యాధి నిరోధక టీకాలు వేయించుట, వీటన్నింటినీ తు"చ ప్రతి సూపర్వైజర్ తప్పక పాటిస్తే మాత శిశు మరణాలు ఉండవన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని నిబద్ధతతో మానిటర్ చేస్తూ 30 తారీఖు నుంచి జరగబోయే స్పెషల్ మెడికల్ క్యాంపుల్ని సక్సెస్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ జార్జ్, హెచ్ఈఓ గుణశేఖర్, డిపిహెచ్ఎన్ఓ రేణుక ప్రభ, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

టూరిజం వృద్ధితో ఉపాధి అవకాశాలు : మేయర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

పర్యాటక రంగం అభివద్ధి చెందితే వారసత్వ సంపద సంస్కతి అభివద్ధి చెందడం తో పాటు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగు అవుతాయని చిత్తూరు నగర మేయర్ ఆముద అన్నారు. బుధవారం ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా చిత్తూరు నగరంలోని గాంధీ సర్కిల్ నుంచి అంబేద్కర్ భవన్ వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా చిత్తూరు నగర మేయర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్, నగర కమిషనర్ అరుణ, నెహ్రూ యువ కేంద్రం అధికారి ప్రదీప్, బాబురెడ్డి, నగరపాలక హెల్త్ అధికారి శ్రీనివాస్ లతో పాటు పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్న 2కే రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అత్యంత ప్రసిద్ధి చెందిన ప్రదేశాలు ఉన్నాయని, వాటి గురించి ఇతరులకు తెలియజేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా స్వయంభు గా వెలిసిన శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకుడు, చిత్తూరు ఫారెస్ట్, భూమిరెడ్డిపల్లి రిజర్వాయర్, కలవగుంట రిజర్వాయర్ వంటి ప్రాంతాలలో పర్యాటక రంగాన్ని అభివద్ధి చేయడం జరిగిందని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో కాణిపాక వరసిద్ధి వినాయకుడి ఆలయం తో పాటు బోయకొండ గంగమ్మ ఆలయానికి ప్రధానంగా రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు, పర్యాటకులు వస్తారన్నారు. కుప్పంలోని ననియాల ప్రాజెక్టు, రాజుల కోట, కైగల్ వాటర్ ఫాల్స్ వంటి ప్రాంతాలు ఎంత గానో ప్రసిద్ధి చెందాయని అన్నారు. చిత్తూరు నగర కమిషనర్ అరుణ మాట్లాడుతూ ప్రాచీన సంపదను కాపాడుకోవడంతోపాటు వాటి విశిష్టతను అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

కాణిపాకం వినాయకుని దర్శించుకున్న జడ్పీ చైర్మన్

చిత్తూరు అర్బన్: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, ఆలయ ఈవోలు జడ్పీ చైర్మన్ కు స్వామివారి తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని అందించారు.

ఇంటి పట్టాలు ఇచ్చేందుకు భూ సేకరణ : కలెక్టర్

చిత్తూరు అర్బన్: వివిధ ప్రాంతాలలో ఇంటి పట్టాలకు సంబంధించి మరిన్ని దరఖాస్తులు రావడం జరిగిందని ఇందుకోసం భూ సేకరణ 10రోజుల లోగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ,ఆర్డీవోలు, తహసీల్దార్ ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి స్థలాల కోసం పలు దరఖాస్తులు రావడం జరిగిందని, వీటన్నింటినీ పంపిణీ చేసేందుకు స్థల సేకరణ చేయాలనన్నారు. జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, హౌసింగ్ పీడీ పద్మనాభం పాల్గొన్నారు.

భవ్య శ్రీ మృతిపై ఎస్పీతో చర్చించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్

చిత్తూరు అర్బన్: పెనుమూరులో బాలిక భవ్యశ్రీ మతిపై మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ బుధవారం జిల్లా ఎస్పీతో చర్చించారు.నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందని వాసిరెడ్డి పద్మకు వివరించిన జిల్లా ఎస్పీ ఈ కేసులో ఎటువంటి ఒత్తిడి లేదని,ఫోరెన్సిక్ నివేదిక రాగానే పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

600 ఓటర్లకు మించి ఉంటే ప్రత్యేక కేంద్రం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

వారం రోజులుగా 3,796 దరఖాస్తులు ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు రావడం జరిగిందని, అక్టోబర్ 17న పోలింగ్ కేంద్రాల జాబితా, అక్టోబర్ 27న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ తెలిపారు. బుధవారం డిఆర్ఓ ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ వారం రోజులుగా జిల్లాలో ఓటర్ల జాబితా మార్పులు చేర్పులకు సంబంధించి ఫామ్ 6 కు సంబంధించి 1715, ఫామ్ 7 కు సంబంధించి 790, ఫామ్ 8కి సంబంధించి 1291 దరఖాస్తులు వచ్చాయన్నారు. . ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 27న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో ఒకే ప్రదేశంలో 600 మందికి పైగా ఓటర్లు ఉన్నట్లయితే ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సిపిఎం తరపున గంగరాజు, సిపిఐ నుంచి నాగరాజన్, కాంగ్రెస్ నుంచి పరదేశి, వైఎస్ఆర్సిపి నుంచి ఉదయ్ కుమార్, టిడిపి నుంచి సురేంద్ర కుమార్ ప్రతినిధులుగా హాజరయ్యారు.

జగనన్నకు చెబితే 15రోజుల్లో పరిష్కారం : జేసీ

ప్రజాశక్తి - వెదురుకుప్పం

'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమంలో అందని అర్జీలకు 15 రోజుల్లో పరిష్కారం లభిస్తుందని జేసీ పి.శ్రీనివాసులు చెప్పారు. బుధవారం వెదురుకుప్పం మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. మొత్తం 746 అర్జీలు వచ్చాయి. ఇందులో అధిక శాతం రెవెన్యూ వారివే. జేసీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కేంద్రానికి రాకుండా, వారంలో రెండు రోజులు ప్రతి బుధ, శుక్రవారాల్లో మండల స్థాయిలో స్పందన నిర్వహిస్తున్నామన్నారు. కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఒ ప్రభాకరరెడ్డి, ఆర్‌డిఒ రేణుక, డిఆర్‌డిఎ, ద్వామా, గృహ నిర్మాణ సంస్థ పీడీలు తులసి, గంగాభవాని, పద్మనాభం పాల్గొన్నారు.

వెదురుకుప్పంను తిరుపతి జిల్లాలో కలపాలి : టిడిపి

వెదురుకుప్పంను తిరుపతి జిల్లాలో కలపాలని జేసీ దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం జరిగింది. మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని, పంచాయతీ కాంప్లెక్స్ మరుగుదొడ్డి మధ్యలో అక్రమ షెడ్డు తొలగించాలని జేసీ శ్రీనివాసులు దృష్టికి టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి పి.మోహన్ మురళి తీసుకెళ్లారు.

ఆస్పత్రిలో విశ్రాంతి తీసుకునే స్థలం లేక మురుగు కాల్వ గట్టుపై పడుకున్న రోగుల బంధువులు

విశ్రాంతి గృహాన్ని మందుల గోదాంగా మార్చేసిన వైద్యాధికారులు

ఏహెచ్‌లో 'విశ్రాంతి'కి చోటేది..?

- మందుల గోదాంగా విశ్రాంతి భవనం
- సేద తీరే దారి లేక రోగి బంధువుల అవస్థలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పేరుకు పెద్దాస్పత్రి. తూర్పు మండలాల ప్రజలకు ప్రధాన దిక్కు. సంపూర్ణ కోవిడ్ కేర్ కేంద్రంగానూ రూపుదిద్దుకుంటోంది. త్వరలో 150 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందనుంది. ఆసుపత్రికి అనుబంధంగా నెఫ్రో ప్లస్ ఉచిత డయాలసిస్ కేంద్రంగా నడుస్తోంది. అయితే ఇన్ని ఉన్నా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా ఉండే రోగులకు అటెండర్లుగా వస్తున్న బంధువులకు తగిన విశ్రాంతి గదులు మాత్రం అందుబాటులోని లేని వైనం. దీంతో సేద తీరేందుకు సరైన వసతి లేక రోగుల బంధువుల అవస్థలు వర్ణనాతీతం. ఐదేళ్ల కిందట ఆసుపత్రి ఆవరణలో ఓ విశ్రాంతి భవనాన్ని నిర్మించినా అది దుర్వినియోగం కావడంతో రోగుల బంధువులకు ఇబ్బందుల తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే ఆసుపత్రిలో విశ్రాంతి తీసుకోకూడదంటూ ఓ వ్యక్తిని సెక్యూరిటీ సిబ్బంది బయటకు పంపేయడంతో ఆసుపత్రి ముందున్న డ్రైయినేజీ కల్వర్టుపై నిద్రిస్తూ మురుగుకాలువలో పడి మృతి చెందిన సంఘటన రెండు రోజుల కిందట చోటు చేసుకుంది. విశ్రాంతి గదులు అందుబాటులో ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని రోగి బంధువులు ఆసుపత్రి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.

మందుల గోదాంగా విశ్రాంతి భవనం

తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, సత్యవేడు, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం, పెళ్లకూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట తదితర మండలాల గ్రామాల పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలన్న గొప్ప ఆశయంతో ఆనాటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి పట్టణంలోని అయ్యలనాడు చెరువులో 1996 జూలై 7వ తేదీన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దాదాపు 3 కోట్లా 87 లక్షల 70 నిధులతో వందపడకల ఆసుపత్రి నిర్మాణం జరిగింది. రెండేళ్ల కిందట ఆసుపత్రి సిల్వర్ జూబ్లి వేడకలు సైతం జరుపుకుంది. అయితే ఆసుపత్రికి వస్తున్న రోగుల తాకిడి దృష్ట్యా 100 నుంచి 150 పడలకు పెంచాలని ప్రతిపాదన చేశారు. ఈ క్రమంలోనే ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువులు ఇబ్బందులు పడకుండా 2019లో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో రెండు గదులతోటి ఓ విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. అయితే భవనాన్ని నిర్మించి నాలుగేళ్లు కూడా కాకముందే దాన్ని మందుల గోదాముగా మార్చేశారు ఆసుపత్రి అధికారులు.

విస్తరణ పనుల్లో జాప్యమే కారణమా..!

వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టాక ప్రస్తుత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి దినదినాభివృద్ధి చెందుతోంది. ఆసుపత్రికి గ్రేడ్-ఏ గుర్తింపు తీసుకు రావడంలోనూ ఆయన కృషి మరువలేనిది. ప్రస్తుతం రూ.12 కోట్ల వ్యయంతో ఆసుపత్రి విస్తరణ పనులు జరుగుతున్నాయి. 2021లో ప్రారంభమైన ఈ పనులు ఇంకనూ సాగుతుండటంతో ఆసుపత్రిలో మందులను నిల్వ చేసుకునే వీలులేక విశ్రాంతి భవనాన్ని మందుల గోదాముగా మార్చారన్న విమర్శలు వస్తున్నాయి. కాంట్రాక్టర్‌కు అధికార పార్టీ మధ్య ఏర్పడ్డ తగాదా కారణంగా విస్తరణ పనుల్లో జాప్యం జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి.

విస్తరణ పనుల వల్లే: డాక్టర్ విజయలక్ష్మి, సూపరింటెండెంట్

ఆసుపత్రిలో జరుగుతున్న విస్తరణ పనుల వల్ల మందుల నిల్వకు గదుల కొరత ఏర్పడింది. అందుకే గతంలో ఉన్న వైద్యాధికారులు విశ్రాంతి భవనాన్ని మందుల నిల్వకు వినియోగించారు. ప్రస్తుతం పనులు పూర్తి కావస్తున్న నేపథ్యంలో త్వరలోనే విశ్రాంతి భవనాన్ని పూర్తి స్థాయిలో రోగుల బంధువుల కోసం అందుబాటులోకి తెస్తాం.

108 అంబులెన్స్‌లో మగ బిడ్డకు సుఖ ప్రసవం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: పెనుమూరు మండలం లో, మత్తిరేవులకు సమీపంలోని విజయపురం కాలనీకి చెందిన జి. రాణి (20)కి పురిటి నొప్పులు రావటంతో ఆమె భర్త నాని వెంటనే బుధవారం 108 అంబులెన్స్‌కు సమా చారం అందించారు. 108 అంబులెన్స్ సిబ్బంది సమాచారం అందిన వెంటనే హుటాహుటిన ఘటనా స్థలానికి 10 నిమిషాల్లో చేరుకోగా అప్పటికే తల్లికి పురిటి నొప్పులు అధికం కావటంతో వెంటనే అంబులెన్స్ లో పండంటి మగబిడ్డ ప్రసవించిందని ఇఎమ్‌టి బద్రి, పైలట్ డి. రమేష్, డిస్ట్రిక్ మేనేజర్ మోహన్ బాబు తెలిపారు. తల్లి, బిడ్డ క్షేమంగా వున్నారని తెలిపారు. స్థానికులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నేరాలు తగ్గుముఖం చేపట్టాలి: డిఎస్పి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: నేరాలు తగ్గు ముఖం పట్టేలా కావాలని పలమనేరు డిఎస్పి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల సంఖ్యను అధికం కాకుండా చూసేందుకు పోలీసు వ్యవస్థ విధులు చేపట్టాలని కేసులు నమోదు చేసేటప్పుడు నిజ నిర్ధారణ లు అయిన తర్వాత వాటికి సరిపడే సెక్షన్ల కేసులు నమోదు చేయాలని పాత కేసులు పరిశీలించి పరిష్కారమయ్యేవి చేయించి కేసులు పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంభూపాల్, ఏఎస్ఐలు మల్లప్ప, రామచంద్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర, పురుషోత్తం ఆస్గర్, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పి సుధాకర్‌రెడ్డి

ఘనంగా గణేష్ నిమజ్జనం

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన రామసముద్రంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీ కాలనీకి చెందిన ప్రజలు వినాయక చవితి సందర్భంగా భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్య పూజలు చేస్తూ బుధవారం గ్రామంలో విగ్రహాన్ని ఊరేగిస్తూ నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి వివిధ రకాల ఆకృతులతో కూడిన బొమ్మలతో కూడిన నృత్యం చేయించారు. కీలుగుర్రాలు, లాఫింగ్ బుద్ధ, ఆంజనేయ వేషధారులు, కర్రలపై నడిచే మనుషులతో పురవీధులలో ఊరేగింపు చారు. నిమజ్జన ర్యాలీ వెంట భక్తులు అన్నదానం చేశారు.

బాబును సీఎం చేయడానికి ప్రజలు సిద్ధం: బొజ్జల రిషిత రెడ్డి

ప్రజాశక్తి - రేణిగుంట : నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రేణిగుంట పట్టణంలోని వేణుగోపాలపురంలో బాబు కోసం మేము సైతం కార్యక్రమంలో పాల్గొన్న బొజ్జల రిషిత రెడ్డిని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ... టిడిపి నాయకులు గజమాలతో సన్మానించి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. మాతమ్మ గుడిలో బొజ్జల రిషిత రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బొజ్జల హర్షిత రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాథ్, టిడిపి రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి కొరియర్ రవి, మండల ఎస్సీ సెల్ నాయకులు నెల్లూరు సుబ్రహ్మణ్యం, పిఆర్ సి మాజీ చైర్మన్ దేవళ్ల రమణ, కన్నా రెడ్డి, మేరీ, బాబు, సిటీ సుబ్రహ్మణ్యం, చెన్నయ్య, కిరణ్, దినేష్, సుధా, నాగేశ్వరరావు, శివయ్య, గౌస్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇరికిపెంటలో జగనన్న సురక్ష

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఇరికిపెంట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ఆరోగ్య సర్వే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది బుధవారం నిర్వహించారు. వైద్యాధికారి జయసింహ మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలోని కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వము అందజేసిన ఫారం నందు నింపి నివేదికలను ఆన్లైన్ చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా ఇరికి పంటలు బుధవారం 150 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు మాత్రలు అందించామని తెలిపారు. బిపి, షుగర్, జలుబు, జ్వరం, దగ్గు ఇతర వ్యాధులు ఉన్నాయా? అని రక్త పరీక్షలు నిర్వహించి నివేదికలను ఆన్లైన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప, పంచాయతీ కార్యదర్శి మేనక, ఎమ్ ఎల్ హెచ్ పి శాభరి, ఏఎన్ఎం మదనిక, ఆశా కార్యకర్తలు గుణవతి, నాగరత్న, శ్రీలక్ష్మి, నాయకులు సూరి రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపిడివో కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న జడ్పీసిఈవో

ఎంపిడివో కార్యాలయం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి కార్వేటినగరం : కార్వేటినగరం లో ఎంపీడీఓ కార్యాలయాన్ని బుధవారం జడ్పీసిఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆఫీస్ నందు పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించి,"జగనన్నకు చెబుదాం, స్వచ్ఛత హి సేవా, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం "లపై సమీక్ష నిర్వహించి, సదరు ప్రోగ్రామ్ లను పటిష్టంగా అమలు పరచాలని సూచించి, జడ్పీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సమావేశపు భవనమును పరిశీలించి, పెండింగ్ లో వున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, ఎంపిడిఓ ను ఆదేశించారు.అదే విధంగా సచివాలయ సిబ్బంది విధి నిర్వహణ లో సమయపాలన పాటించాలని, లేనిపక్షం లో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో అందించాలని తెలిపారు.జడ్పీసిఈవోతో పాటు కార్వేటినగరం ఎంపిడిఓ మోహన మురళి, సిబ్బంది ఉన్నారు.

రికవరీ చేయకపోతే చర్యలు తప్పవు: పిడి

ప్రజాశక్తి - ఎస్ ఆర్ పురం : ఉపాధి హామీ పథకం లో ప్రభుత్వం మంజూరు చేసిన మామిడి చెట్లు , ఫారం పనులు లో జరిగిన నష్టాన్ని రికవరీ చేయకపోతే చర్యలు తప్పవని చిత్తూరు డ్వా మా పిడి గంగాభవాని సిబ్బంది నీ హెచ్చరించారు. గత వారం రోజులుగా గ్రామ స్థాయిలో 2022-23 సంవత్సరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో మంజూరు చేసిన చెట్లు , ఫారం పనుల పై ఇద్దరు ఎస్ ఆర్ పి లు ,నలుగురు డి ఆర్ పి లు సిబ్బందితో కలసి గ్రామ స్థాయిలో నిర్వహించిన సామాజిక తనిఖీ జాబులు దాఖలను మండల పారదర్శకత సంస్థ ఓపెన్ ఫోరం సామాజిక తనిఖీ లో బుధవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్వహించారు. మండలంలో 11 కోట్ల రూపాయలు పనులు చేశారు. ఈ సందర్భంగా పలు పంచాయతీలలో సామాజిక తనిఖీ లో సిబ్బంది మామిడి చెట్లు చనిపోవడం , ఫారం పనులు పూడి పోయింది అని ఫిర్యాదు మేరకు ఎం పి ఓ ఈజీఎస్, హౌసింగ్ ద్వారా 6,550 రూపాయలు రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ విజిలెన్స్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి , అంబుడ్స్‌మెన్ పద్మజ , ఎంపీడీవో కృష్ణయ్య , ఎపిడి శోభన్ బాబు , ఏ పి ఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జోరు వర్షం.. కూలిన స్లాబులు

ప్రజాశక్తి -నగరి: మండల పరిధిలో మూడు రోజుల పాటుగా కురుస్తున్న జోరువర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పాటు పాత భవనాలకు చెందిన స్లాబులు వర్షపు నీటితో తడిచి కూలి కింద పడుతున్నాయి. బుధవారం పట్టణ పరిధి భేరివీధిలోని ఒక నివాసం ముందున్న స్లాబు, సత్రం దక్షిణపు వీధిలోని ఒక భవనానికి చెందిన స్లాబు అకస్మాత్తుగా కూలిపోయింది. ఆ సమయానికి కింద ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒక్కసారిగా స్లాబు పడి పెద్ద శబ్దం రావడంతో ఇరుగు పొరుగు వారు భయాందోళనకు గురయ్యారు.

రేపటి మహాధర్నాకు తరలిరండి..

దళితులు, గిరిజనులు, వ్యవసాయ కార్మికులకు పిలుపు

ప్రజాశక్తి -పలమనేరు: ఈ నెల 29వ తేదీన విజయవాడలో జరగనున్న మహా ధర్నాకుదళితలు, గిరిజనలు, వ్యవసాయ కార్మికులు తరలిరావాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరి ఈశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు పిలుపు నిచ్చారు. బుధ వారం పట్టణంలోని పెట్రోల్ బంక్ నుంచి పెద్ద బజారు, జాబిలి విధి మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నూరు ఈశ్వర్, ఓబుల్ రాజు మాట్లాడుతూ... దళితుల ఆత్మగౌరవం, సంక్షేమం, ఉపాధి, దళితవడల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సమానత్వం, సామాజిక న్యాయమే ధ్యేయంగా చేపట్టిన దళిత రక్షణ బైక్ జాత నిర్వహించామన్నారు యాత్ర ముగిసిందన్నారు. దళితుల సమస్యల పరిష్కారానికి 29న విజయవాడ ధర్నా చౌక్ లో జరగనున్న మహాధర్నాకు దళితులందరూ తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాకాల సుబ్రహ్మణ్యం, ఎం శివకుమార్ కెవిపిఎస్ ,వ్యవసాయ కార్యదర్శి సంఘం నాయకులు సోమశేఖర్, రాజా, జయంతి, వినోద్, నరసింహులు, రెడ్డప్ప ,సుధాకర్ పాల్గొన్నారు.

కల్లాం భూమిని కబ్జా నుండి కాపాడండి..

గ్రామస్తుల వినూత్న నిరసన

ప్రజాశక్తి -వెదురుకుప్పం: కల్లాం భూమిని కబ్జా కాకుండా కాపాడాలని గ్రామస్తులు అందరూ కలిసి వినూత్నంగా బ్యానర్ తో ప్రదర్శన నిర్వహించారు. బుధవారం ఆ గ్రామస్తులుమాట్లాడుతూ వెదురుకుప్పం మండలం, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు హాజరై సమస్యలు ఉన్నా రైతుల దగ్గర నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ నేపథ్యం లో జక్కదొన గ్రామానికి చెందిన గ్రామస్తులు సర్వే నెంబరు 320/2 కల్లాం భూమి ఉంది. కొందరు స్థానిక నాయకులు ఈ భూమిని ఆక్రమించుకోవడానికి యత్నిస్తున్నారని ఆ కబ్జాదారుల నుంచి ఆ భూమిని కాపాడాలని గ్రామస్తులు అందరూ కలిసి బ్యానర్ తో నిరసన తెలిపారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, తహశీల్దారుకి సంబంధిత ఆదేశాలు ఇచ్చారు.

నిరసన తెలుపుతున్న జక్కదొన గ్రామస్తులు

గిఫ్ట్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి: డిఎం

ప్రజాశక్తి -సోమల: పీలేరు ఆర్టీసీ డిపో నుండి సోమల– కలకడ మార్గ మధ్యంలో నడిచే బస్సు సర్వీసుల లో ప్రయాణించే ప్రయాణికులు ఆర్టీసీ వారు అందజేస్తున్న గిఫ్ట్ స్కీం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీలేరు డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు. బుధవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ బుధవారం నుండి పీలేరు డిపోకు చెందిన సోమల– కలికిరి– కలకడ మార్గంలో తిరిగే నాలుగు ఆర్టీసీ సర్వీసులలో ప్రయాణించేవారు టికెట్ కొనుగోలు అనంతరం టికెట్ వెనకాల తమ పేరు, ఫోన్ నెంబర్ రాసి బస్సులోనే ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ లో వేస్తే ప్రతినెల 26వ తేదీ లక్కీ డ్రా తీసి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామని ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎంతో సురక్షితమైందని ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

వైసీపీ ఆటలు ఇంకెంతో కాలం సాగదు: టిడిపి

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పుట్ట గతులు ఉండవని పలువురు టిడిపి నేతలు పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బుధవారం 16వరోజు రిలే నిరాహారదీక్షలో నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నేతలు రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి పాచిగుంట మనోహర్ నాయుడు, గంగాధర నెల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్,కామసాని కోదండ రెడ్డి, మునిరాజుల యాదవ్, లోకనాథరెడ్డి, చెంగల్రాయ యాదవ్, దేవరాజులు, నాగేశ్వరరాజు , మునిరత్నం నాయుడు, శివప్రసాద్ , అరుల్ నాథన్, జాన్ , పదకుమార్, గోపి, ప్రకాష్, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు మనోహర్‌నాయుడు

కుప్పం: కుప్పంలో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల టిడిపి నాయకులు అర్ధనగ్న ప్రదర్శ న చేశారు. ఈ సందర్భంగా అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేస్తూ బాబుతో మేము సైతం..అంటూ నినాదాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కావాలని అక్కసుతో చంద్రబాబుపై అవినీతి మరక అంటించి మానసిక క్షోభకు గురి చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

టిడిపి నాయకుల అర్థ నగ్న ప్రదర్శన

మినీ బైపాస్ రోడ్‌కు అంబేద్కర్ సర్కిల్ పేరు పెట్టాలి

ప్రజాశక్తి -పుంగనూరు: పుంగనూరు పట్టణంలో ఉన్న మినీ బైపాస్ రోడ్డుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గా నామకరణం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నేత ఎన్ ఆర్ అశోక్ కోరారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్లో విగ్రహానికి లైటింగ్ గ్రిల్ ఏర్పాటు చేయడంతో బుధవారం మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వైసీపీ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుంగనూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి లైటింగ్ చుట్టూ గ్రిల్ ఏర్పాటు చేసినందుకు మంత్రివర్యులు పెద్ద రెడ్డి రామచంద్ర రెడ్డి కి , ఎంపీ మిథున్ రెడ్డి కి చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డప్పకి, ఉడ చేర్మన్ వెంకట రెడ్డి యాదవ్ కి మునిసిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ కి దళిత సంఘాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. పుంగనూరుదళిత సంఘాల నాయకులు , మాల మహానాడు ఎస్సీ ఎస్టి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజక వర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేశారని గతంలో ఎవరు చేయని అభివృద్ధి ఇటీవల చేశారని నాయకుల పని తీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాజ, శంకరప్ప, పెంచుపల్లి కృష్ణప్ప,మాల మహానాడు . భాస్కర్ రెడ్డి మంజు సర్పంచ్ అంజప్ప పాల్గొన్నారు.

బీసీవై మత సామరస్యం

ప్రజాశక్తి -పుంగనూరు: "సామాన్యుడి చేతిలో అధికారం.. ప్రజా రాజకీయం" అజెండాగా ఏర్పడిన "భారత చైతన్య యువజన పార్టీ" విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ నిత్యం పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఈ క్రమంలోనే మత సామరస్యం విల్లివిరిసేలా బుధవారం ఒకేరోజున పలు కార్యక్రమాలు, ఆర్థిక సాయాలు, బహుమతులు అందించారు. పార్టీ విధానాలు, సిద్ధాంతాలు,అధినేత ఆశయాలు నచ్చిన పలువురు నేతలు పార్టీలో చేరుతున్నారు.. చేరికల విషయంలో అధినేత రామచంద్ర యాదవ్ ఆచితూచి స్పందిస్తున్నారు.

రూ. 10 లక్షల విలువైన బహుమతులు

పుంగనూరు నియోజకవర్గంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణలో భాగంగా "వినాయక చవితి ఉత్సవ పోటీలు (మండపాల అలంకరణ, విగ్రహాల రూపాలు, నిర్వహణ) నిర్వహించారు. దాదాపు 300 వినాయక ఉత్సవ నిర్వహణ కమిటీలు ఈ పోటీలో పాల్గొన్నారు.. వీరిలో విజేతలను బుధవారం ఎంపిక చేసి, మొదటి బహుమతిగా రూ. 5,11,116 నగదు, ద్వితీయ బహుమతిగా రూ. 2,11,116 నగదు.., తృతీయ బహుమతిగా రూ. 1,11,116 నగదుని అందించారు. దీంతో పాటూ పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతిగా నగదు బహుమతులు ఇచ్చారు.. నియోజకవర్గం చరిత్రలో ఒక పార్టీ లేదా ఒక రాజకీయ నేత ఇంత భారీగా ఉత్సవ పోటీలు నిర్వహించడం, బహుమతులు పంపిణీ చేయడం ఒక చారిత్రిక అంశం అంటూ ప్రతీ ఒక్కరూ సానుకూల స్పందన వ్యక్తపరిచారు.

చర్చి నిర్మాణానికి రూ. 50 వేలు

చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలంలోని గ్రామస్థులు చర్చి నిర్మాణం సాయం కోసం ఎదురు చూస్తుండగా.., విషయం తెలుసుకున్న రామచంద్ర యాదవ్ వారిని పిలిపించి మాట్లాడి. రూ. 50 వేలు తక్షణ సాయం అందించారు.. భవిష్యత్తులో ఏ సహకారం కావాలన్నా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చర్చి సంఘం సభ్యులు, ఫాదర్ తదితరులు రామచంద్ర యాదవ్ సహకారం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పుంగనూరు ప్రాంతానికి చెందిన గౌసియా అనే ఏడేళ్ల ముస్లిం బాలిక విద్యుత్తు ప్రమాదానికి గురై వేలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.. ఆ కుటుంబ పేద పరిస్థితి తెలుసుకున్న రామచంద్ర యాదవ్ తక్షణమే స్పందించి రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించారు.. ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.. ఈ నేపథ్యంలో పుంగనూరు మహమ్మదీయ సంక్షేమ కమిటీ తరపున రామచంద్ర యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, అధినేత సిద్ధాంతాలు ఇటీవల బాగా ప్రజల్లోకి వెళు న్నాయి. అనేక వర్గాల ప్రజలు, నాయకులూ వీటిపట్ల ఆకర్షితులవుతున్నారు.. ఈ క్రమంలోనే తిరుపతికి చెందిన మహిళా నాయకురాలు కృష్ణవేణి తన అనుచరులతో కలిసి ఈరోజు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "దశాబ్దాల తరబడి రాష్ట్రంలో దోచుకు తింటున్న ఈ పార్టీలకు. ఆ దోపిడీ నాయకులకు సరైన సమాధానం రామచంద్ర యాదవ్ అని ఆయన ఆశయాలు నచ్చి పార్టీలో చేరానని చెప్పారు. ఈ క్రార్యక్రమంలో భారీ సంఖ్యలో అనుచరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. బీసీవైపార్టీ నేతలు చెనకంటి సాంబమూర్తి ,మాజీ ఏఎంసీ చైర్మన్ హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసన

ప్రజాశక్త- చిత్తూరు అర్బన్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొంగారెడ్డిపల్లి వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో బుధవారం వన్నెకుల క్షత్రియ సంఘం నాయకులు చంద్రబాబుకు మద్దతుగా దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్యకుల క్షత్రియ సంఘం రాష్ట్ర నాయకులు టిడిపి నాయకులు టిసి రాజన్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా జగన్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులను జైలుకు పంపడం అత్యంత దుర్మార్గం అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. ఎలాంటి తప్పులు చేయని చంద్రబాబు నాయుడు త్వరలో క్లీన్ షీట్ తో విడుదలై ప్రజల ముందుకు వస్తారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, వన్యకుల క్షత్రియ సంఘం నాయకులు త్రిమూర్తి, విజయం, శరవణలతోపాటు పలువురు పాల్గొన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.

కవికి మరణం లేదు..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కవికి మరణం లేదనీ, పుస్తకాల్లో నిత్యం జీవి స్తాడని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసు లు అన్నారు. ప్రముఖ కవి లగడపాటి భాస్కర్ సంస్కరణ సభను బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీనివాసులు పాల్గొన్నారు. లగడపాటి భాస్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. సాహితీ లోకానికి లగడపాటి భాస్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. స్వర్ణమూర్తి, మోహన్ కుమార్, అన్నపూర్ణ,, రవీంద్ర ,జైచంద్ర, గణేష్, గురునాథం, అన్వర్ భాష, నాగమణి పాల్గొన్నారు.

బస్సులపై పేర్లు మార్చాలి: ఎంఇవో

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: బస్సులపై ఉన్న పేర్లను మార్చాలని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని సరోజిని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను మండల విద్యా శాఖాధికారులు నాగేశ్వరరావు టు రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యా సామర్థ్యాలు,విద్యార్థుల నమోదు,అటెండెన్స్ అప్ ల వినియోగము , పాఠశాల విద్యార్థుల కోసం బస్సుల వినియోగము మొదలగు విషయాలను పరిశీలించారు. పాఠశాల వారు చిత్తూరు ఆర్ కే మోడల్ పాఠశాల పేరు తో ఉన్న బస్సులను సరోజినీ పాఠశాలకు ఉపయోగించడం వలన ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరిపై చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని మందలించారు. ఇదే పాఠశాలలో రెండు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని అవి ఆర్కే మోడల్స్ పాఠశాల పేరుతో ఉన్న బస్సులుగా గుర్తించామని బస్సుల కండిషన్ లేని వాహనాలను విద్యార్థుల తరలించేందుకు ఉపయోగించరాదని ఇకనైనా మీ ప్రవర్తనను మార్చుకోవాలని లేకుంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి తగిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి -శాంతిపురం : చిత్తూరు జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అంటే మన పూర్వీకులు చేస్తున్న విధానంలో పురుగు మందులు, రసాయనిక ఎరువులు వాడకుండా పొలంలో నవధాన్యాలు చల్లుకొని భూసారం పెంచుకొంటూ కర్చు తగ్గించుకుంటూ వ్యవసాయం చేయడం ద్వారా భూమిని ఆరోగ్యం గా ఉంచడంతో పాటు మన ఆరోగ్యం కూడా కాపాడు కోవచ్చు అన్నారు. రాష్ట్ర సీనియర్ కన్సల్టెంట్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతు ప్రకృతి వ్యవసాయం చేయడానికి వెలుగు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి పని చేయాలని ప్రతి సంఘ సభ్యరాలు తనకు వున్న పొలాలలో ఇంటి ఆవరణలో పెరటి తోటలో కూరగాయల పంటలు ప్రకృతి వ్యవసాయం చేసుకొని 365 రోజుల ఆదాయం పొందుతూ, ఆరోగ్యాలను కాపాడు కుంటూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. వెలుగు ఎపియం గ్రీటా మాట్లాడుతూ శాంతిపురం మండలం ప్రకృతి వ్యవసాయం కు మెడల్ మండలం ఎంపిక కావడం వల్ల వెలుగు సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి పనిచేసి ప్రకృతి వ్యవసాయంలో మంచి ఫలితాలను వచ్చేలా ప్రతి ఒక్కరు వారి యొక్క కర్తవ్యాలను నిర్వహించాలని తద్వారా శాంతిపురం మండలం మోడల్ మండలంగా ఎంపికై నందున మంచి గుర్తింపును వచ్చేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాంచారమ్మ షఫీ, వెంకటేష్,చంద్రు రాజేశ్వరి, నాగరాజు రెడ్డి, నాగ రమేష్, జయసుధా పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల జగనన్నతోనే నెరవేరుతోంది..

- మంత్రి ఆర్కే రోజా సోదరులు రామ్ ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి -నగరి : మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం, సత్రవాడలలోని నిరుపేదలు పదుగురికి మంత్రి ఆర్కేరోజా సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి బుధవారం పట్టాలు పంపిణీ చేశారు. దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్నా సొంత ఇల్లు నిర్మించుకోవడానికి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వారు పలు సమస్యలను ఎదుర్కొన్నారు. వారు మంత్రి ఆర్కేరోజాకు తమ సమస్యను విన్నవించుకోగా అధికారులు పొజిషన్ సర్టిఫికెట్లను సిద్ధం చేయడంతో వారికి ఇళ్ల నిర్మాణానికి ప్రట్టాలు సిద్ధమయ్యాయి. వాటిని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆమె సోదరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఎవ్వరూ స్వంత ఇల్లు లేకుండా ఉండకూడదన్న ముక్యమంత్రి ఆశయం, మంత్రి సహకారంతో పలువురు పేదలు నేడు స్వంత ఇంటికి యజమానులు కానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, వైస్‌చైర్మన్ బాలన్, కోఆప్షన్ సభ్యులు ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా వ్యవసాయ మండలి విజ్ఞాన యాత్ర

ప్రజాశక్తి - క్యాంపస్ : చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రామచంద్రారెడ్డి అధ్యక్షతన, ఆత్మ, చిత్తూరు వారి ఆధ్వర్యంలో చిత్తూరుజిల్లా వ్యవసాయమండలి సభ్యులు నేడు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం తిరుపతిలోని విభాగాలను చూసి వ్యవసాయంలో నూతన సాంకేతికతను తెలుసుకొనే వివిధ కేంద్రాలను బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ సంచాలకులు రమణ పలు విభాగాల ప్రధాన శాస్త్రవేత్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

షాదీ మహల్ నిర్మాణం కోసం స్థలం పరిశీలన

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రం సోమల– కందూరు మార్గంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో షాదీ మహ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని ఎంపీడీవో నాగరాజు, ఎంపిపి ఈశ్వరయ్య బుధవారం పరిశీలించారు. శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి షాది మహల్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్న సందర్భంగా స్థల పరిశీలన చేసి శిలాఫలకాన్ని ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లను పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, ఖాదరభాష, జేఈ పిఆర్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష చారిత్రక నిర్ణయం: నోడల్ అధికారి

ప్రజాశక్తి -నగరి : జగనన్న ఆరోగ్య సురక్ష చారిత్రక నిర్ణయం అని జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. ఈ నెల 30వ తేదీన నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించనున్న నేపథ్యంలో బుధవారం నగరిలో అర్బన్ హెల్త్ సెంటర్లను మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఏఈ రమేష్‌లతో పాటు వెళ్లి వైద్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. సెంటర్లకు విచ్చేస్తున్న ఇన్‌పేషంట్ల వివరాలను ఆరాతీశారు. మున్సిపల్ పరిధిలో క్యాంపుల ఏర్పాటుపై చర్చించారు. అనంతరం డాక్టర్ రవిరాజు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అర్బన్ హెల్త్ సెంటర్ల తరపున 14 జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు, విలేజ్ క్లినిక్ తరపున 464 క్యాంపులు నిర్వహిస్తామన్నారు. వీటికి సంబంధిత తేదీలు నిర్ణయించడంతో పాటు క్యాంపులో పాల్గొనే స్పెషలిస్టులు, వైద్యులకు విధులను కూడా కేటాయించడం జరిగిందన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు చేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారన్నారు. పలువురికి వారికి షుగర్ ఉందా? బీపీ ఉందా? రక్తంలో హిమోగ్లోబిన్ సరిపడా ఉందా అన్న విషయాలు తెలియకుండా వదిలేయడం పలు పర్యవసానాలకు దారితీస్తోందన్నారు. వీటిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి వైద్య పరీక్షలు అందించడానికే ఈ కార్యక్రమమన్నారు. ఇందులో భాగంగా తొలుత వార్డు, గ్రామ వాలంటీర్లు వారున్న ప్రాంతాల్లో నివాసితులకు క్యాంపు సమాచారం అందిస్తారన్నారు. అనంతరం హెల్త్ డిపార్ట్‌మెంట్ నుంచి ఏఎన్ఎంలు, ఆశాలు ప్రతి ఇంటికి వెళ్లి బీపీ, షుగర్. బ్లడ్‌లో హిమోగ్లోబిన్ పరీక్షలతో పాటు దగ్గుంటే గల్లపరీక్ష, జ్వరం ఉంటే డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వ్యాధులతో బాధపడేవారిని క్యాంపులకు తీసుకెళ్లి వైద్యచికిత్స అందిస్తారన్నారు.

ఎస్వీయూలో కనిపించని జాతీయ సేవా పథకం దినోత్సవాలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పరిధిలో దాదాపుగా 300 పై చిలుకు డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలలు పనిచేస్తున్నాయి. తిరుపతిలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో జాతీయ సేవా పథకానికి సంబంధించిన రోజును దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అయితే జాతీయ సేవా పథకం వివిధ యూనిట్ల భాగం ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థుల సమ్మేళనంతో నిర్వహించడం జరిగింది. అయితే ఎస్వీయూలో మాత్రం జాతీయ సేవా పథకం పేరుకు మాత్రమే ఆఫీసు కనిపిస్తున్నట్లు ఉందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. జాతీయ సేవా పథకం విద్యార్థుల మధ్య సఖ్యతను, ఐక్యతను సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేసేందుకు ఉద్దేశించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కమిటీ యుజిసికి సూచించింది ఇందులో భాగంగా 1969వ సంవత్సరం, సెప్టెంబర్ 24వ తేదీ జాతీయ సేవా పథకాన్ని డిగ్రీ, విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో డిగ్రీ, పిజి, జూనియర్ కళాశాలలో నిర్వహించాలని ఏర్పాటు చేశారు. జాతీయ సేవా పథకం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల మధ్య ఐక్యతను సోదర భావాన్ని, సౌభాతృత్వాన్ని పెంపొందించి కలిసిమెలిసి సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయడం ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులు సమాజసేవలో ఏ విధంగా భాగస్వాములు కావాలో తెలియచెప్పే ముఖ్య ఉద్దేశమే ఎన్ఎస్ఎస్ ముఖ్య విధి. అయితే శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ఎస్ఎస్ భవనం మాత్రమే కనిపిస్తుందని, అందులో పని చేసే వ్యక్తులు, డైరెక్టర్లు క్షేత్రస్థాయిలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నో జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలకు ఆదర్శంగా ఉండవలసిన ఎస్వీ యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ కేంద్రం ప్రస్తుతం మరుగున పడటం బాధాకరంగా ఉందని విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు శ్రద్ధ వహించి క్యాంపస్‌లో మరుగున పడుతున్న జాతీయ సేవా పథకం కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువచ్చి నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో పరిపాలన భవనం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బి ట్రేటర్, చిత్తూరు.

DRCF No.332/2022

M/s కపిలేశ్వర్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మదనపల్లి. ...డిస్ప్యూటెంట్

Vs

వై.ఉమమహేశ్వరి, వగైరాలు. ...అపోనెంట్స్

అపోనెంట్ నెం.3 మరియు 5కు నోటీసు

అపోనెంట్ నెం.3 డి.నరేష్‌కుమార్, S/o నల్లప్ప, వయస్సు 35 సం॥లు, హిందూ, పి.సి.సివిల్ పిసి నెం.2941, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, మదనపల్లి, డోర్‌నెం.3-31, బాల సముద్రం, రామసముద్రం, చిత్తూరు జిల్లా

అపోనెంట్ నెం.5 బండి శివకుమార్, S/o గురవయ్య, వయస్సు 32 సం॥లు, హిందూ పి.సి-సివిల్, పి.సి.నెం. 4154, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, మదనపల్లి, డోర్‌నెం.6-34, సోమల, చిత్తూరు జిల్లా.

డిస్ప్యూటెంట్ డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.1,61,325/-లు రాబట్టుకొనుటకు గాను మీ పైన దావా దాఖలు చేసి డిస్ప్యూట్‌లో అపోనెంట్ నెం.3 మరియు 5 అయిన మీరు 30.9.2023న తేదీన ఉదయం 11.00 గంటలకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ఆఫీస్ ఆఫ్‌ది డిస్ట్రిక్ రిజిస్ట్రార్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్, చిత్తూరు నందు హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేనియెడల మీ పరోక్షమున డిస్ప్యూట్ తీర్మానించబడును.

By Order of the Hon'ble Deputy Registar of Chits/ Arbitrator, Chittor, O/o The District Registar and Stamps Department, Chittor.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బి ట్రేటర్, చిత్తూరు.

DRCF No.336/2022

M/s కపిలేశ్వర్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మదనపల్లి. ...డిస్ప్యూటెంట్

Vs

యు.లవన్న, వగైరాలు. ...అపోనెంట్స్

అపోనెంట్ నెం.2 మరియు 3కు నోటీసు

అపోనెంట్ నెం.2 కె.వెంకటరమణ, S/o వెంకటస్వామి, వయస్సు 52 సం॥లు, హిందూ, పిసి ఎఆర్ చిత్తూరు.

అపోనెంట్ నెం.3 రెడ్డెప్ప, S/o జయరామయ్య, వయస్సు 57సం॥లు, హిందూ, మెకానిక్ టిటిడి సారిన్ డోర్‌నెం.27, వినాయకనగర్ కోటర్స్, తిరుపతి జిల్లా.

డిస్ప్యూటెంట్ డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.3,23,120/-లు రాబట్టుకొనుటకు గాను మీ పైన దావా దాఖలు చేసి డిస్ప్యూట్‌లో అపోనెంట్ నెం.2 మరియు 3 అయిన మీరు 30.9.2023న తేదీన ఉదయం 11.00 గంటలకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ఆఫీస్ ఆఫ్‌ది డిస్ట్రిక్ రిజిస్ట్రార్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్, చిత్తూరు నందు హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేనియెడల మీ పరోక్షమున డిస్ప్యూట్ తీర్మానించబడును.

By Order of the Hon'ble Deputy Registar of Chits/ Arbitrator, Chittor, O/o The District Registar and Stamps Department, Chittor.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బి ట్రేటర్, చిత్తూరు.

DRCF No.338/2022

M/s కపిలేశ్వర్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మదనపల్లి. ...డిస్ప్యూటెంట్

Vs

టి.శ్రీనాథ్ అరుణ్‌రాయల్, వగైరాలు. ...అపోనెంట్స్

అపోనెంట్ నెం.3కు నోటీసు

అపోనెంట్ నెం.3 జి.రాజశేఖర్, S/o వెంకటరమణ, వయస్సు 34 సం॥లు, హిందూ, పిసి తిరుమల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, తిరపతి డోర్‌నెం.3-7, అంబేద్కర్ కాలనీ, నిమ్మనపల్లి, చిత్తూరు జిల్లా.

డిస్ప్యూటెంట్ డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.2,26,500/-లు రాబట్టుకొనుటకు గాను మీ పైన దావా దాఖలు చేసి డిస్ప్యూట్‌లో అపోనెంట్ నెం.3 అయిన మీరు 30.9.2023న తేదీన ఉదయం 11.00 గంటలకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ఆఫీస్ ఆఫ్‌ది డిస్ట్రిక్ రిజిస్ట్రార్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్, చిత్తూరు నందు హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేనియెడల మీ పరోక్షమున డిస్ప్యూట్ తీర్మానించబడును.

By Order of the Hon'ble Deputy Registar of Chits/ Arbitrator, Chittor, O/o The District Registar and Stamps Department, Chittor.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బి ట్రేటర్, చిత్తూరు.

DRCF No. 341/2022

M/s కపిలేశ్వర్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మదనపల్లి. ...డిస్ప్యూటెంట్

Vs

వై.సదశివప్పనాయుని వారు, వగైరాలు. ...అపోనెంట్స్

అపోనెంట్ నెం.1కు నోటీసు

అపోనెంట్ నెం.1 వై.సదశివప్ప నాయునివారు, S/o జయచంద్రనాయుడు, డోర్‌నెం.1-1, గొల్లపల్లి, పలసవాండ్ల పల్లి, గుర్రంకొండ, చిత్తూరు.

డిస్ప్యూటెంట్ డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.4,27,630/-లు రాబట్టుకొనుటకు గాను మీ పైన దావా దాఖలు చేసి డిస్ప్యూట్‌లో అపోనెంట్ నెం.1 అయిన మీరు 30.9.2023న తేదీన ఉదయం 11.00 గంటలకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ఆఫీస్ ఆఫ్‌ది డిస్ట్రిక్ రిజిస్ట్రార్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్, చిత్తూరు నందు హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేనియెడల మీ పరోక్షమున డిస్ప్యూట్ తీర్మానించబడును.

By Order of the Hon'ble Deputy Registar of Chits/ Arbitrator, Chittor, O/o The District Registar and Stamps Department, Chittor.